తూరుపున ఎరుపు ఎగబాకటం ప్రారంభించినప్పటి నుంచీ ఆ అరుణిమ పడమటి దిశలోకి జారిపోయేంతవరకూ సైనిక్‌పురి క్వారీలోని బండల్ని పగలగొడుతుంటారు కూలీజనం!
చీకటి పడగానే వారి పనిముట్లకి విశ్రాంతి లభిస్తుంది. అంతవరకూ రాళ్ళని పిండి చేసిన జనం కందిపోయిన తమ అరచేతుల్ని కంచు కంచాల్లోని నీళ్ళలో ముంచి సేద దీర్చుకుంటారు.

సైనిక్‌పురీబండ సెగల్ని చిమ్ముతోంది! పగలంతా రాళ్ళని పగలదీయటంలో తమ చెమటని చెరువులుగా చేసిన ఆ శ్రమ జీవుల్ని అలసట ఆవరించింది. గుంపులు గుంపులుగా చేరి విశ్రాంతి తీసుకుంటూన్న వారి మనసులు బండబారి పోయాయి. మధ్యాహ్నం జరిగిన ఓ సంఘటన కాస్తా వారి మస్తిష్కాల్ని మూగవోయేలా చేసింది.

ఆ మధ్యాహ్నం 'బర్మా' ప్రేలుడులో కూలీజనం నాయకుడు బలరాం హఠాత్తుగా గాయపడ్డాడు. అతణ్ణే హుటా హుటిన గాంధీ ఆసుపత్రికి

# రాళ్ళు

## —శేషం పురుషోత్తమాచార్య

గోదావరి లోయలో భద్రాచలంకి దూరంలో మారుమూల అడవుల్లోని చక్కని చిక్కని ప్రకృతి వొడిలో ఎదిగిన ఆ జనం అమాయకత్వాన్ని, అజ్ఞానాన్ని ఇపుడారాళ్ళు స్వంతం చేసుకున్నాయి. అరమరికలు లేని వారి జీవితాల్ని ఈ ప్రపంచం కబళించి వేస్తోంది.

### కథ వెనుక కథ

*తాజ్‌మహల్ నిర్మాణంలో రాళ్ళెత్తిన కూలీలెందరు ?*

*........తెలీదు!*

*చార్‌మినార్ కట్టడానికి సున్నం మోసిన పనివాళ్ళెవరో ?*

*........తెలీదు!*

*కనీసం మీ ఇంటి పునాదులకోసం రాళ్ళెలా వచ్చాయో తెలుసా ?*

*తెలీదు......*

*.....ఎంత అన్యాయం ! — కనీసం యిపుడయినా తెలుసుకోండి!*
*....మనకి నీడని కలిపించే రాళ్ళని తొలిచే రాళ్ళలాంటి మనుషుల కథే...*

*ఈ... రాళ్ళు!*



—ఎస్. పురుషోత్తమాచార్య,
94, డిఫెన్స్ కాలనీ
సైనిక్‌పురి,
హైదరాబాదు—500 594.

తరలించటం జరిగింది. అయితే అతగాడి వెంట వెళ్ళేందుకు మాత్రం కూలీల్లోంచి ఎవరికీ అనుమతి లభించలేదు. ఆ కారణంగా ప్రతి వ్యక్తిలోనూ ఆదుర్దా అలుముకుని పోయింది.

బలరాం భార్య లక్ష్మి మనసు పూర్తిగా అదుపుతప్పిపోయింది. ఆమెని ఓదార్చగలిగే శక్తి ఎవరికీ వున్నట్టుగా లేదు. ప్రతి సంవత్సరపు ఆనవాయితీగానే ఈ సంవత్సరం కూడా శ్రీరామనవమి పండగ వరకు భద్రాచలం వెళ్ళేందుకు అందరూ సిద్ధపడుతున్న తరుణంలో బలరాం క్కి ప్రమాదం వాటిల్లడం అందరినీ వికలితుల్ని చేసింది.

నిజాం హయాంలో బ్రిటిష్ అధికారులు భద్రాచలం అడవుల్లో వేటకి వచ్చేవారు! వారికి అక్కడి ఆటవిక జనవాసాలు మజిలీలుగా ఉపయోగపడేవి! ఆ మజిలీలలో బలరాం వారికి తోడుగా వుండేవాడు....! వారి సాంగత్యంలో అతనికి కొద్దిపాటి చదువొంటపట్టింది.

కాలగమనంలో కారడవులు చిట్టడవులుగానూ, చిట్టడవులు పంట పొలాలుగాను మారటంతో ఆ అడవుల నీడని కోల్పోయిన ఆటవికులు కాస్తా వొడ్డున పడిన చేపల్లా విల విల్లాడి పోయేరు. అలాంటి సమయంలో భద్రాచలం నుంచి హైదరాబాదుకు వలస వెళ్ళిన భూషయ్య దృష్టి కాస్తా వారిపై పడింది. ఆ కారణంగా అంతవరకూ



నవ్వుని అడవుల్లో విరిసిన వారి జీవితాలు కాస్తా హైదరాబాదులో సైనిక్‌పురీ క్వారీ కంకితమై పోయాయి.

బయలు దేరేముందు భూషయ్య నుంచి పెద్ద పెద్ద మొత్తాల్లో అప్పుగా తీసుకుంటారా జనం! ఆ డబ్బుతో వయసు మళ్ళిన తమ పెద్దలకి వసతుల్ని ఏర్పాటు చేస్తారు. ఆ తర్వాత ఆ అప్పుని తీర్చేందుకు పిల్లా జెల్లాతో భూషయ్య లారీల్ని ఎక్కేస్తారు. ఆ క్షణం నుంచీ ఏడాది పొడుగునా బండల్ని పిండి చేస్తూ వుంటారు. సంవత్సరానికోసారి శ్రీరామ నవమి సందర్భంగా తమ తమ నెలవులకి వెడుతుంటారు. అక్కడ మిగిలి వున్న ముసలీ ముతకతో ఓ పది రోజులు సంతోషంగా గడిపి తిరిగి రైలెక్కేస్తారు. తిరిగి వచ్చాక ఆ పదిరోజుల ఆనందానుభూతుల్ని నెమరు వేసుకుంటూ మళ్ళీ శ్రీరామ నవమి కోసం ఎదురు చూస్తుంటారు.

పండగకి ఓ నెల ముందుగానే తమ తమ పద్దుపుస్తకాల్ని బలరాం కందిస్తారా బండజనం! బలరాం అప్పటి నుంచీ రాత్రి బగళ్ళు కూర్చుని కూడికలూ, తీసి వేతలతో కుస్తీలు పట్టి ఎవరికెంత రావాల్సి వుంటుందో తేలుస్తాడు. అలా తయారు చేసిన తన లెక్కలతో భూషయ్య లెక్కల్ని సరిదిద్దుతాడు. అలా ప్రతి సంవత్సరమూ జరుగుతూ వస్తోంది. కాని ఈ సంవత్సరం భూషయ్య లెక్కల్లో చాలా తేడాని కనిపెట్టాడు బలరాం! ఆ లెక్కల్ని సవరించ వలసిందిగా భూషయ్యని హెచ్చరించినప్పటికీ అతనందుకు సుముఖంగా కనిపించ పోవడంతో బలరాం తన వాళ్ళందరినీ కూడగట్టుకుని ఎదురు తిరిగేందుకు సిద్ధమయ్యేడు. అది చూసి బలరాంని ప్రలోభపరచాలనుకున్న భూషయ్య ప్రయత్నం కూడా నెరవేరలేదు. దాంతో బలరాంపై కక్షని బూనాడు భూషయ్య.

ఆ రోజునుంచీ బలరాంపై ఎలాగయినా దెబ్బ తీయాలంటూ పొంచివున్న ప్రయత్నం కాస్తా వారం క్రితమే నెరవేరింది.

'పెప్ప'పై 'తావుని' తాకే బదులుగా 'సమ్మెట' కాస్తా బలరాం పిడికిలిపైన పడింది. ఆ పోటుకి బలరాం కుడి చేతి బొటన వ్రేలు కాస్తా గాల్లో కెగిరిపోయింది. ఆ అంగవైకల్య కారణంగా కూలీ జనం జీత భత్యాల లెక్కల్ని పూర్తి చేయలేక పోయాడతను. ఆ అసరా తీసుకుని భూషయ్య విజృంభించేడు.. కూలీ జనంకు రావలసిన పెద్ద మొత్తాన్ని స్వాహా చేసేందుకు సిద్ధపడ్డాడు

ఆ అన్యాయాన్ని కళ్ళారా చూస్తూ భరించలేక పోయాడు బలరాం. ఆ విపత్తు నెదుర్కొనేందుకు తన ఎడమ చేతిని ఉపయోగిస్తూ కూలీ జనం లెక్కల్ని ఓ కొలిక్కి చేరుస్తున్నాడన్న సంగతి భూషయ్యకి తెలిసిపోయింది! అందుకు ప్రతిఫలంగా ఆ రోజు మధ్యాహ్నమే హాస్పటల్ పాలయ్యాడు బలరాం!

బలరాంకి ఎలాంటి గాయాలు తగిలింది ఎవరికీ తెలీనీకుండా చేసాడు భూషయ్య. పైగా బలరాం వెంట ఎవరినీ హాస్పటల్‌కి వెళ్ళనీకుండా క్వారీ ముట్టూ రౌడీలని పెట్టి కట్టడి చేసేడు. దాంతో ఎవరికీ బయటకు వెళ్ళేందుకు అవకాశం లేకుండా పోయింది. రౌడీల నెదిరించే ధైర్యం లేక తమలో తామే కుమిలి పోసాగారా జనం!

గతంలో తాకిలి దెబ్బకి ఎగిరిన ఓ రాతి రవ్వ తగిలి లక్ష్మికి ఓ కన్ను లొట్టబోయింది. ఆ మిగిలిన ఒంటి కన్నుతోనే బలరాంని నిండుగా నింపుకుంది. లక్ష్మి! బలరాంతో పెళ్ళయ్యాక ఆమె కూలీం

వాడకి పెద్ద ఇల్లాలి హోదాని సంతరించుకుంది. ఈడు మీరిన వయసులో జరిగిన పెళ్ళయినప్పటికీ లక్ష్మి కడుపు వెంటనే పండింది. నిండు చూలాలుగావున్న భార్యని ఇల్లు కదలనీకుండా కాపాడుకుంటూ పుట్టబోయే బిడ్డ గురించి ఏవో కలలు కంటూ వచ్చాడు బలరాం.

మూడున్నర పదులు దాటిన లక్ష్మి, బలరాం జీవితంలోకి కేవలం ఓ సంవత్సరం క్రిందటే ప్రవేశించింది... వెన్నెల రాత్రుల్లో, పసుపు వారిన బండ పెచ్చులపైన పరచుకున్న పావడల్లో, లక్ష్మి వాడిలో తలవాల్చి కోనపదాలని కమ్మగా పాడుతూ డొల్ల పెచ్చుపై దరువులు వేస్తూ గడిపిన రాత్రులు వారిరువురకూ మధురానుభూతుల్ని అందిస్తున్నాయి. అంతవరకూ మరో ఆడదాని సంపర్కం ఎరుగని బలరాం రెండు కళ్ళల్లోనూ కంటి కంటి లక్ష్మి ఒక్కతే ఒంటరిగా నిలిచి పోయింది....

.....చీకటి చిల్లుల దుప్పటి పరచుకుంది. కూలీల వాడ పాకల కప్పుల్లోంచి లోపల గుడ్డిదీపాల కాంతులు తొంగి చూస్తున్నాయి. బండ పైన 'కనేల్' రాళ్ళపై చేరగిలబడి వున్న జనం కళ్ళలో మాత్రం అంధకారం అలుముకుని వుంది.

ఆ రోజు ప్రేలుళ్ళు వుండవని చెబుతూ లక్ష్మిని గుడిసెలోనే వదిలి వెళ్ళాడు బలరాం.

సాధారణంగా ప్రేలుళ్ళు వున్నప్పుడు అంతా దూరంగా చెట్లక్రింద గడుపుతూ వుంటారు. అలాంటప్పుడు మధ్యాహ్నం వినిపించిన ప్రేలుడు విషయం మాత్రం ఆవిడకు అంతుపట్టలేదు. కాని సాయం కాలం యథాప్రకారంగా గుడిసెలకి చేరాల్సిన జనం ఎంతకీ రాకపోయేసరికి ఆమె కేదో అనుమానం కలిగి దిగ్గున లేచి మెల్లిగా క్వారీ వంక అడుగులు వేసింది.

"అదిగో లక్ష్మి...! లక్ష్మి వస్తోంది!" తనని చూసిన జనం గుసగుసలాడటం వెంటనే గమనించింది లక్ష్మి. ఆమె అనుమానం కాస్తా అధికం కాసాగింది. ఆ ఆదుర్దాని అణుచుకోలేక పోయిందామె

"బలరాం!" అంటూ గావుకేక వేస్తూ నిండుకడుపు ఎగిరిపడుతూండగా జనం వైపుని పరిగెత్తిందామె.

లక్ష్మిని ఓదార్చే శక్తి ఎవరికీ లేకుండా పోయింది. విషయం తెలిసిన వెంటనే ఆమె కాస్తా స్పృహని కోల్పోయింది.

ఆ రాత్రి ఎవరికీ నోట ముద్దపడలేదు.. గొంతు తడవలేదు.

ఉదయం లారీ డ్రైవర్ సూర్యారావు రాగానే బలరాం విషయం కొద్దిగా తెలిసింది.


నిన్నటి మధ్యాహ్నం 'బర్మా' ప్రేలుడు తెగిరిన ఓ 'బెండ' ముక్క బలరాం కడుపులో దిగబడిందన్న సంగతి తెలియగానే అంతా హతాశులై పోయారు. పండగ దగ్గర పడుతుండగా జరిగిన ఈ ప్రమాదం రానున్న వారి ఆనందానికి అడ్డుగోడగా తోచింది.

భర్త ఆసుపత్రిలో కోలుకుంటాడనీ, త్వరగా వస్తాడనీ లారీ డ్రైవరు ఎంతగా నచ్చచెప్పినా లక్ష్మి శోకం మాత్రం మానలేదు. ఆమె ఆరాటం ఏమాత్రం తగ్గుమొఖం పట్టలేదు సరికదా అడపాదడపా స్పృహని కోల్పోతూ మూర్ఛనమభవించసాగిందామె.

ఓ పక్క ప్రొద్దెక్కుతున్నా కూడా జనం రాళ్ళని తన లారీ లోకి ఎక్కించేందుకు రాకపోయేసరికి విసుక్కున్నాడులారీ డ్రైవర్. అతగాడు ఎంత అరిచినా లాభం లేకుండా పోయింది. చివరకు విసుక్కుని భూషయ్యకు చెప్పేందుకు వెళ్ళాడు.

రాత్రంతా తిండిలేక పోవడంతో తల్లుల ప్రేవుల హోరు యినుమడించింది. అచేతనంగా, అర్ధనగ్నంగా కూరుకుని వున్న వారి వక్షస్థలాల్లో వేళ్ళాడుతున్న తోళ్ళసంచిల్లాంటి పాలిండ్ల మొనల్ని ఆబగా చప్పరిస్తున్నారు పసివాళ్ళు.. దూరంగా పాకల్లోని గిన్నెలన్నింటినీ తిరగేసి ఏమీ దొరక్క ఆకలితో రోదించసాగాయి వారి పెంపుడు జాగిలాలు.

రోజూ క్వారీకి ఓ మంచినీటి లారీ వస్తుంది! ఆ లారీలోని నీళ్ళని ఆడవాళ్ళు పట్టుకెళ్ళడం పరిపాటి! కాని ఈరోజు మాత్రం ఎవరూ ఆ బండివంక వెళ్ళేందుకు సిద్ధపడకపోవడంతో ఆ బండి నుంచి కారిపోతున్న నీరంతా కూడా లోయలోకి జారిపోసాగింది.



### మందు

"వెక్కిళ్లు ఆపటానికి మందు ఉన్నదా అని అడిగితే గూబ పగలకొడతావా ఆయ్?"

"వెక్కిళ్లు పోగొట్టటానికి మందు అదేసార్. ఇప్పుడు చూడండి మీ వెక్కిళ్లు దెబ్బకి ఎలా పోయాయో"

"ఏడ్చినట్లుంది వెక్కిళ్లు నాక్కాదు, బయట నిలబడ్డ మా ఆవిడకి, ఈ దెబ్బ ఆవిణ్ణే కొడితే బాగుండేది"

"ఆ..!"

— శ్రీకొండ (ఎర్రబోడు).


### తింటారా?

పురుగుల మందు అమ్మే దుకాణానికి వెళ్లి అడిగాడు నారాయణ.

"ఎలకల మందు వుందా?"

"వుంది. ఇక్కడ తింటారా? పార్సెలా?" అన్నాడు గతంలో హోటల్లో పనిచేసిన సేల్స్‌మేన్.


— పద్మశ్రీ (నాగారం)




### సినిమాటిక్

సినిమాటిక్ రొమాన్స్‌లో థ్రిల్ ఏముంటుంది? చుట్టూ జనం ఓ వైపు షాట్ ఓకె అవుతుందా? లేదా అని టెన్షన్. మరోవైపు మేకప్ చెదిరిపోకుండా జాగ్రత్త తీసుకోవడం. ఇదంతా చేస్తూ రొమాన్స్ గూర్చి ఆలోచించే 'సీన్' వుండదు అంటుంది రొమాన్స్ గూర్చి అడిగినప్పుడు వాణీవిశ్వనాథ్

— విజయార్క





## గొప్ప

శోభనం రాత్రి...

"యావండీ పెళ్లికి ముందు మీరెవర్నయినా ప్రేమించారా'?

"అవన్నీ ఎందుకు ఇప్పుడు"

"అబ్బే ఏం లేదు మీరెక్కువ మందిని ప్రేమించారో నేను ఎక్కువ మందిని ప్రేమించానో తెలుసుకుందామని"

"ఆ....?"

— ఎం.వి.కిరణ్ కుమార్
(విజయవాడ

* * *

## పర్సు

"నీ వెయ్యి రూపాయలు పోయినవి అని కంప్లయింట్ ఇచ్చావు గా దొరికాయా"

"ఆ... దొరికాయ్ సార్"

"ఎక్కడ దొరికాయ్"

"మా ఆవిడ పర్సులో"

— సిహెచ్.వి.వి.ఎస్.మూర్తి
(కొమరగిరిపట్నం

ఓ గంట తర్వాత ధుమ ధుమ లాడుతూ జీపు దిగాడు భూషయ్య! అంతకుముందు తను రాగానే దిగ్గున లేచి మంచనే జనం ఈ నాడు మాత్రం కూర్చున్న చోటి నుంచి లేవక పోవడంతో ఎంతో అవమానంలా తోచిందతనికి. దాంతో అతనికి కోపం ముంచుకుని వచ్చింది. పెనుకేకలు వేయసాగాడతను.

"ఏందిర లం.. ల్లార! గట్ల కూసున్నరు లారీ వచ్చింది కనిపించలేదేర ? మాల్ పోవాలి! లేవ్తర లేదా!"

అతడి అరవుంకి జనం కదలలేదు

"మేం మొదట బలరాంని చూడాలి!" ఏకకంఠంతో పలికిన ఆ కూలీ జనం వంక విస్తుపోతూ చూసాడు భూషయ్య. అలాంటి దెపుడూ జరగక పోవడంతో అతనికి పరిస్థితి విషమించినట్లుగా తోచింది. ఆ అవాంతరంలో నుంచి బయట పడేందుకు ఆలోచించసాగాడు. వెంటనే ముస్తీ' కోసం లారీ డ్రైవర్ని పంపేడు.

భూషయ్య ఆదేశాల మేరకి కూలీజనం పద్దు పుస్తకాలతో ముస్తీని హాజరుపరిచాడు లారీ డ్రైవరు.

ఆ పద్దు పుస్తకాలతో కూలీల ముందుకు నడిచాడు భూషయ్య.

"ఇదిగో చూడండి మదుసులూ! మీ మంచికే చెబుతూన్నా! మీ లెక్కలు సిద్ధం గున్నాయ్! పోయినేడుకంటె ఈ ఏడు ఓ రెండొందలు ఎక్కువిస్తాండ! ఈ సారి పోయేపుడు వచ్చేపుడూ కూడా లారీల్లో పంపిస్త! మీకు రైలు ఖర్చులుకూడా తప్పుతయ్! కొత్తప్పుల్ని కూడా ఇయ్యాలే ఇస్త! ఈ లారీలో మాల్ పోనీండి! రాత్రికి మస్తాను సాబుని పిలిసిన! కుసీ వేసుకుని పైసలు దీసుకుని రాత్రికే భద్రాచలం పోండి!... మీ బలరాంకు తగ్గంగానే జీపులో నేనే పంపిస్త!" అన్నాడు భూషయ్య.

భూషయ్య లౌక్యం కాస్తా ఆ క్షణంలో తారక మంత్రంలా పని చేసింది. ఊహించకుండా రెండు రోజులకు ముందే ప్రయాణం.. మొత్తం డబ్బు..!

పైగా ఓ రెండొందలెక్కువగా ఈ సాయంత్రమే ముడతాయని భూషయ్య చెప్పింది వారికి నమ్మశక్యం గాకుండా వుంది. సాయంత్రం చేతబడనున్న రూపాయల కాగితాల రెప రెపలు వాళ్ళ కళ్ళముందు కదిలాయి! అంతేగాకుండా భూషయ్య పిలిపిస్తానన్న మస్తాను సాబు 'గుడుంబా' వాసనలు కాస్తా వారి గుండెల్లో గుప్పుమనసాగాయి!

దాంతో లేని శక్తిని కూడగట్టుకుని లారీని రాళ్ళతో నింపటానికి పరిగెత్తారు జనం.

వారిలో వచ్చిన మార్పును చూసి కుమిలిపోయింది లక్ష్మి. ఆ హఠాత్పరిణామాన్ని ఆమె తట్టుకోలేక పోయింది. తన వాళ్ళు తన భర్తకు అన్యాయం చేయటానికి సిద్ధపడటం చూసిన బాధ యినుమడించిందామెలో ఆ పరంగానే కాబోలు ఆమెని పురిటి నొప్పులు ముంచి వేసేయి. ఆ నొప్పుల్ని తాళలేకా, దూరంగా నడవ లేకా ఆ మండుటెండలోనే ఆ ఏటవాలు రాతిపళ్ళెంపై కుప్పలా కూలి పోయిందామె! ఆ స్థితిలో ఆమె నుంచి వెలువడిన బిడ్డ కాస్తా లోయలోకి జారింది. తెగని బొడ్డు ప్రేవు ఆధారంతో వేళ్ళాడుతున్న ఆ శిశువు శరీరంకాస్తా వేడి రాతి పళ్ళెంపై చుర్రు మంటూ కాల సాగింది.

ఆ బిడ్డ ఆక్రందనలు కాస్తా అందరి దృష్టిని లక్ష్మిపైకి మళ్ళించేయి.

అంతా పరుగెత్తుకొచ్చారు.

లక్ష్మి పరిస్థితిని చూసిన ఆడవాళ్ళ హృదయాలు మొదట తల్లడిల్లేయి! మగాళ్ళని అక్కడ నుంచి తరిమేసి లక్ష్మి చుట్టూ మూగారు.

లక్ష్మి వాస్థితిలో చూసిన ఆడవాళ్ళకి వెంటనే మనసు మారింది. తాము ఎంతటి నీచానికి దిగిందీ వారికి తెలిసి వచ్చింది....

క్షణాల్లో మంచినీటి లారీ నుంచి నీరు కదిలి వచ్చింది.

స్పృహలో లేని లక్ష్మినీ, ఆమెనుంచి వేళ్ళాడుతున్న బిడ్డనీ తడిపివేసింది.

ఆ తర్వాత కొద్దిసేపట్లోనే తమ తమ ఆడవాళ్ళు చేసిన ఉపదేశాలు కాస్తా మగాళ్ళలో మార్పుని తీసికొచ్చాయి. తాములోనయిన ప్రలోభం ఎంతటి హీనమయిందో వారికి తెలిసి వచ్చింది.

ఆ దెబ్బతో అక్కడి వాతావరణంలో ఎంతో మార్పు వచ్చింది!


హఠాత్తుగా కూలీ జనంలో పెల్లుబికిన ధైర్యసాహసాలు చూసి క్వారీకి కాపలా వున్న రౌడీలు కాస్తా పలాయనం చిత్తగించేరు. లారీ డ్రైవరూ, ముస్తీకాలికి బుద్ధి చెప్పేరు.

భూషయ్య కూర్చుని వున్న లారీ కాస్తా అతనితోపాటు లోయలోకి దొర్లిపోయింది.

కట్టలు తెంచుకున్న ఆవేశం తెచ్చిన స్వాతంత్ర్యానందాన్ని తొలిసారిగా చూసారా జనం! ఆ సంతోష బలంతో గాంధీ ఆసుపత్రికి తరలి వెళ్ళిందా జనవాహిని!

పైనికపురి క్వారీ మాత్రం నిశ్శబ్దంగా మిగిలిపోయింది. *

*






## ఎవర్ గ్రీన్

"మీరడిగేది సినిమా రొమాన్సా? రియల్ లైఫ్‌లో రొమాన్సా? సినిమాలో రొమాన్స్ రొటీన్‌గా వుంటుంది. రియల్ లైఫ్‌లో రొమాన్స్ ఎవర్ గ్రీన్‌గా వుంటుంది. వివరంగా చెప్పాలంటే నా పెళ్ళయ్యే వరకు ఓపిక పట్టండి" ఇవి నగ్మా చిలుకపలుకులు.

— విజయార్క